# సంఘటన్ సృజన్ అభియాన్‌తో గద్వాల కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉస్సాహం



**(గద్వాల అక్టోబర్ 16 వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా హరిత హోటల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సంఘటన్ సృజన్అభియాన్ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాలజిల్లా కమిటీ ఆధ్వర్యములో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ సమావేశం కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉస్సాహన్ని నింపిందని జిల్లా స్థాయి పదవుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని. గద్వాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి., ఎమ్ ఎల్ సి ఆమెర్ అలీఖాన్, స్టేట్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సంధ్యారెడ్డి, బూత్ స్థాయి కార్యకర్తలతో నేరుగా సంభాషించి, పార్టీని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేయడానికి సూచనలు, సలహాలు అందించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యొక్క ఉనికిని బలపరిచేందుకు బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం, కార్యకర్తలను సమన్వయం చేయడం, ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాలపై చర్చ జరిగింది ఈ సందర్భముగా పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆదేశాల మేరకు 31 జిల్లాల్లో నూతన కమిటీ లను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని జిల్లా అధ్యక్ష పదవులను ధరకాస్తు రూపంలో తీసుకొని కొత్త బాడీలను ఏర్పాటు చేస్తున్నాని అందుకు మూడు జిల్లాల ఇంచార్జ్ గా నన్ను నియమించారని, గడిచిన ఇరవై సంవస్సరాల నుండి ఉంటున్న అధ్యక్ష, జెనరల్ సెకరేట్రీ పదవులను మారుస్తూ కొత్తవాన్లకు అవకాశమివ్వాలన్న ఉదేశ్యయముతో ఇక్కడకు రావడం జరిగిందని చురుకుగా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయడానికి సిద్ధ%శీ%గా ఉండాలని పార్టీ ఐక్యతకు మరింత బలంగా చేకూర్చాలని అయన అన్నారు. మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ గద్వాల ప్రాంతములో రెండు వర్గాలుగా నాయకులు ఉన్నారని అందులో ఎమ్ ఎల్ ఎ ఈ కార్యక్రమానికి ఎందుకు రాలేదని అడుగగా అయన బి అర్ ఎస్ లో ఉన్నారని జవాభిచ్చారు. ముక్యమంత్రి తో కండువా కప్పుకున్నాడని ప్రశ్నించగా ఆయన ఏదో ఒక పనిలో వెళ్ళింటారు కానీ ఇవన్నీ అడిగి మీరు గొడవలు పెట్టొదండి అని జవాభివ్వడం జరిగింది. ఈ కార్యక్రంలో టీపీసీసీ సభ్యుడు ఎస్ ఎ సంపత్ కుమార్ , స్టేట్ జనరల్ సెకరేట్రీ రాజీవ్ రెడ్డి, బ్లాక్ క్యాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లారెడ్డి, గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా తీర్చిదిద్దాలి - రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

గురువారం మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూరు యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవం కార్యక్రమానికి హాజరైన అనంతరం రాష్ట్ర గవర్నర్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖుల తో ముఖాముఖి కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డి.కె .అరుణ, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిషోర్, ఐ జి. ఎల్.ఎస్. చౌహాన్, ఎస్.పి.డి.జానకి లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలరాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న ప్రధాన మంత్రి జన్మన్, దర్తి ఆబా అభియాన్ పథకాల ద్వారా, స్వయం ఉపాధి, సౌర విద్యుత్తు,పక్కా ఇండ్లు,విద్య తదితర పథకాలు చెంచులకు అందే విధంగా చూడాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో క్షయ వ్యాధి ముందస్తు పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని, క్షయ రహిత జిల్లా,రాష్ట్రంగా రూపొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాజంలో ఉన్న మూఢాచారాలు, రుగ్మతలను పారద్రోలడంలో సామాజిక కార్యకర్తలు, ప్రముఖులు, రచయితలు, కవులు,కళాకారులు వీధి నాటకాలు,జానపద గేయాలు, రచనలు , ద్వారా అవగాహన కల్పించి సామాజిక రుగ్మతలను, క్షయ వ్యాధిని రూపుమాపడంలో ప్రముఖులు తమవంతు కృషి చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు వినూత్న కార్యక్రమాల ద్వారా చెంచులు,ఆదివాసీ మహిళలను మహిళా సంఘాలలో చేర్చుకుంటూ వారి ఆర్థిక స్వావలంబన అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సమావేశం ప్రారంభంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా విశిష్టత, ప్రముఖ పర్యాటక స్థలాలు,విద్య,వైద్యం, వివిధ శాఖల ద్వారా సాధించిన అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు. జిల్లాకు చెందిన విద్య,వైద్యం,క్రీడలు,రచనలు,సేంద్రియ వ్యవసాయం,సామాజిక సేవ వివిధ రంగాలలో 16 మంది ప్రముఖులు తమ తమ రంగాల్లో నిర్వహించిన సేవలను సమావేశంలో వివరించారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అదనపు కలెక్టర్ లు శివేంద్ర ప్రతాప్,మధుసూదన్ నాయక్ లు స్వాగతం పలికారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.తర్వాత గవర్నర్ గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య శాఖ, మెప్మా ద్వారా,రెడ్ క్రాస్ సొసైటీ,మహిళా శిశు సంక్షేమ శాఖ,తదితర శాఖలు ఏర్పాటు చెందిన స్టాళ్లను పరిశీలించారు. ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకం కింద చెంచులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణకు ఏర్పాటు చేసిన మొబైల్ వైద్య వాహనాన్ని గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మొక్క నాటి నీళ్లు పోశారు. అధికారులతో గ్రూప్ ఫోటోలు దిగారు. జిల్లా అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బి అర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరనున్న మాజీ సింగిల్ విండో ఛైర్మెన్



**(గద్వాల అక్టోబర్ 16 వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం సంకాపురం గ్రామం మాజీ సింగిల్ విండో ఛైర్మెన్ సంకాపురం రాముడు శుక్రవారం ఏఐసీసీ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు మాజీ సింగిల్ విండో చైర్మెన్ సంకాపురం రాముడు అయిజ పట్టణ కేంద్రములోని తన పార్టీ కార్యాలయంలో చెప్పడం జరిగింది. మాజీ సింగిల్ విండో చైర్మెన్ సంకాపురం రాముడు మాట్లాడుతూ మేము అనగా అలంపూర్ నియోజకవర్గంలో ఐజ మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులం గత 10 సంవత్సరాల నుండి బి ఆర్ ఎస్ పార్టీకి ఎన్నో సేవలు చేసినాము. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గెలుపు కొరకై గతంలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పని చేసినాము అయినప్పటికి ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెల్సీ టిఆర్ఎస్ నాయకులు గ్రామ స్తాయి నాయకులకు కార్యకర్తలకు సరైన గౌరవం కూడ ఇవ్వడం లేనందున మేమందరము మూకుమ్మడిగా బి ఆర్ ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మరి బి ఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేయుచున్నాము. కావున మాయొక్క రాజీనామ పత్రాన్ని స్వీకరించి ఆమోదించగలరని తెలియజేస్తున్నాము. పార్టీ లో ఉన్న అంతర్గత సమస్యలపై పలుమార్లు అలంపూర్ నియోజిక వర్గ ఇన్చార్జి నియోజిక వర్గ మంత్రి దృష్టికి, మరి జిల్లా అధ్యక్షులు దృష్టికి తీసుకెల్లిన మాకు న్యాయం జరగలేదు కాబట్టి రాజీనామ సమర్పిస్తున్నాము.

# 18న జరిగే తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయండి



అఖిలపక్ష పార్టీల జేఏసి పిలుపు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్ర బిసి జేఏసీ పులుసు మేరకు తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కల్వకుర్తి బీసీ సంఘాల నేతలు, వివిధ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ శిబిరం వద్ద తెలంగాణ బంద్ పోస్టర్ ని విడుదల చేశారు. తెలంగాణలో ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలు తమ సంపూర్ణ మద్దతును తెలియజేయడం జరిగింది. అదేవిధంగా బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఐక్యంగా అందరిని కలుపుకొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ సదానంద గౌడ్,బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ అధ్యక్షులు రాజేందర్, బహుజన మేధావి కానుగుల జంగయ్య, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, %జూ×% పరుషరాములు ,%వీ=ూ% వీరస్వామి,శేఖర్, ఊరుకొండ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఎల్లయ్య గౌడ్ సార్, మొదలగు వారు పాల్గొన్నారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు



**(గద్వాల అక్టోబర్ 16 వుదయం ప్రతినిధి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పనిముట్లను రైతులు పొందాలని కేటి దొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజవర్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025-2026 సంవత్సరానికి రైతులకు రాయితీలో వ్యవసాయ పనిముట్లు అందించనున్నదని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు సన్న చిన్న కారు రైతులకు 50 శాతం సబ్సిడీ ఇవ్వనుండగా, జనరల్ కేటగిరీ రైతులకు 40 శాతం సబ్సిడీ వర్తించనున్నట్లు తెలిపారు. మండలానికి రోటోవేటర్, కల్టివేటర్లు, పవర్ స్ప్రేయర్లు, పవర్ వీడర్, సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్, బండ్ ఫార్మర్, బ్రష్ కట్టర్, పవర్ టిల్లర్లు, బ్యాటరి స్ప్రేయర్లు కేటాయించినట్లు వెల్లడించారు. వ్యవసాయ పనిముట్లు రాయితీలపై పొందుటకు రైతులు ఈ నెల 22వ తేదీ లోపులో సంబంధిత క్లష్టర్ పరిధిలోని ఏఈఓలకు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. దరఖాస్తుకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, పాస్ ఫోటోలు జతపరచాలని, ట్రాక్టర్‌కు సంబంధించిన పనిముట్లు పొందేవారు వ్యవసాయ ట్రాక్టర్ ఆర్‌సీ జిరాక్స్ జతపరచాలని, పూర్తి వివరాలకు ఎంఏఓ నంబర్ 8977745685 ను సంప్రదించాలని పేర్కొన్నారు.. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా, మండల స్థాయి కమిటీల ద్వారా అర్హులైన రైతులను గుర్తించి పరిక రాలు అందిస్తామన్నారు.

# విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సహకరించాలి

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం కింద చదువుతున్న విద్యార్థులను ఎలాంటి ఒత్తిడికి గురి చేయకూడదని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కరెస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు బెస్ట్ అవైలబుల్ పథకాన్ని అమలు చేస్తోందని. పాఠశాల యాజమాన్యాలు వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక బాధ్యత భావనతో ఆలోచించాల్సిందని, బకాయిల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వెంటనే చెల్లింపు చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఈ పథకం కింద ఎంతమంది విద్యార్థులు చేరారు, ఎంతమంది కొనసాగుతున్నారు, ఎవరైనా బలవంతంగా బడి నుండి పంపించబడ్డారా అనే అంశాలను పరిశీలించారు. పాఠశాలల నిర్వహణ, ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, వారి భవిష్యత్తు కోసం యాజమాన్యాలు తమవంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యా రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం పాఠశాలలు పిల్లలకు విద్యను నేర్పడం సామాజిక బాధ్యతగా భావించాలని చెప్పారు. పాఠ్యాంశాల బోధన, వసతుల కల్పనలో వివక్ష చూపకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. బకాయిల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన వసతులు అందించేందుకు యాజమాన్యాలు చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, జిల్లాలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ పాఠశాలల యాజమాన్యాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సిపిఆర్ చేస్తే ప్రాణాలను కాపాడుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట టౌన్ అక్టోబర్ 16( వుదయం ప్రతినిధి)** అకస్మాత్తుగా గుండె పోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీ పీ ఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చు అని, ఈ సీ పీ ఆర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు ఎం ఎల్ హెచ్ పి లకు సిపిఆర్ పై వేర్వేరుగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సిపిఆర్ చేయడం, నేర్చుకోవడం వల్ల సగటు మనిషి ప్రాణాలను ఆగిపోయిన గుండెల్లో రక్తప్రసరణను మళ్లీ పెంపొందించడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను ఉపయోగించుకోవాలని సూచించారు. సిపిఆర్ చేయడం నేర్చుకొని సగటు వ్యక్తి యొక్క ప్రాణాన్ని కాపాడడానికి కృషి చేయాలని ఆరోగ్య శాఖలోని సిబ్బంది మాత్రమే కాకుండా సగటు మనిషి ఎవరైనా కూడా దీన్ని నేర్చుకోవచ్చుని చెప్పారు. ఈ శిక్షణ మొత్తాన్ని మహబూబ్ నగర్ నుండి వచ్చిన ఎంఐసియు డాక్టర్ రఘు రెడ్డి సి పి ఆర్ గురించి శిక్షణ ఇచ్చారు. ముఖ్యమైన అంశాలను వివరించారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులు పర్యవేక్షకులకు మరియు ఎమ్. ఎల్ . హెచ్. పి లకు సిపిఆర్ పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే జయచంద్ర మోహన్ తో పాటు ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సత్య ప్రకాష్ ఎన్ సీ డి కోఆర్డినేటర్ విజయ్ కుమార్, అరవింద్ కుమార్ ,అశోక్ , సిబ్బంది పాల్గొన్నారు.

# శిక్షణా తరగతుల కరపత్రాలు ఆవిష్కరించిన పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు ఈ. శ్రావణి



**(గద్వాల అక్టోబర్ 16 వుదయం ప్రతినిధి)** అక్టోబర్17,18 వ తేదీల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలో నీ బొమ్మన బోయిన అనసూయ ప్రాంగణం శ్రామిక భవన్ లో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ. డబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలనీ పి. ఓ. డబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు ఈ, శ్రావణి పిలుపు నిచ్చారు. గద్వాల పట్టణలోని ఆఫీస్ కార్యాలయం వద్ద శిక్షణా తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భగా అమే మాట్లాడుతూ పి.ఓ.డబ్ల్యూ సంస్థ మహిళా సమస్యలపై, పురుష సమానత్వం కోసం గత 50సంవత్సరాల నుండి అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ తదితర మాదక ద్రవ్యాలను అరికట్టాలని దశబ్దాలగా ఆందోళనలు చేస్తుందని అన్నారు. 30 35 సంవత్సరాల వయసులోనే అనేకమంది మహిళలు వితంతువులుగా మారటానికి, కుటుంబ కలహాలు కు మద్యమే కారణం అని సర్వేలు చెబుతున్నాయని అన్నారు.హింసకు కారనమైన మాదక ద్రవ్యాలను అరికట్టాలని డిమాండ చేశారు. మహిళా సమస్యలపై నిరంతరం పి.ఓ. డబ్ల్యూ కొట్లాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగీత, గాయత్రి, శ్రీలత, అరుణ, అశ్విని, మాధవి, లక్ష్మి, జయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో మిగిలిన సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం



**(గద్వాల అక్టోబర్ 16 వుదయం ప్రతినిధి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2025- 26 విద్యా సంవత్సరానికి జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న బాలబాలికల పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకు జిల్లా కలెక్టర్ ఆదేశా లతో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టి జి ఎస్ డబ్యూ అర్ ఎస్. జిల్లా సమన్వయ అధికారి రామాంజనేయులు తెలి పారు. ఆసక్తిగల విద్యార్థులు తమ దరఖాస్తులను ఈనెల 18వ తేదీన సాయంత్రం 05 గంటల లోపు ఎర్రవల్లిలోని టి జిఎస్‌డబ్యూ అర్ఎస్, డిజిఓ.కు సమర్పించాలని సూచించారు.

# ఘనంగా పోషణ మహా ముగింపు కార్యక్రమం



**అందోల్, అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి)** మెదక్ జిల్లా అల్లాదుర్గం లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా పోషణ మహా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పోషణ మహా ముగింపు కార్యక్రమాన్ని భాగంగా అన్నప్రాసన సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసం చేయడం జరిగింది. జంక్ ఫుడ్ గురించి గర్భిణీలకు బాలింతలకు వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్ కే జయలక్ష్మి , ఆశ వర్కరు మరియు గర్భవతులు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీలకు ఆహ్వానం

## జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**(గద్వాల అక్టోబర్ 16 వుదయం ప్రతినిధి)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (పోలీస్ ఫ్లాగ్ డే-21 అక్టోబర్)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు సంబందించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చు అని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని , ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పీ సూచించారు.

# జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న కేంద్ర పురాతత్వ శాఖ సూపరింటెండెంట్ నిఖిల్ దాస్



**(అలంపూర్ అక్టోబర్ 16 వుదయం ప్రతినిధి)** శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను కేంద్ర పురాతత్వ శాఖ (ఆర్కియాలజికల్) సూపరింటెండెంట్ నిఖిల్‌దాస్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు సూచించిన విధంగా ఆలయము నందు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల గురించి, చేపట్టవలసిన కొన్ని మరమ్మతుల గురించి పరిశీలించి, వీలైనంత త్వరలో ఈ పనులను చేపటుటకు చర్యలు తీసుంటామని వారు తెలియశారు. ఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. దీప్తి, అలంపూర్ కేంద్ర పురాతత్వ శాఖ కన్సర్వేషన్ అసిస్టెంట్ వెంకటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ అక్టోబర్ 16( వుదయం ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ కార్యాలయం కు చేరుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూల బుక్కెను అందజేసి స్వాగతం పలికారు.పోలీస్ గౌరవ వందనం స్వీకరణ, అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్‌ల పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, మహబూబ్ నగర్ ఎం.పి. డి. కె.అరుణ,మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి,డి. ఐ.జి..చౌహాన్, ఎస్.పి.డి.జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్‌కి చెంప పెట్టు లాంటిది

## కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాటికి పంపిన తెలంగాణ ముఖ్యమంత్రి

### జిల్లా బిజేపి అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల అక్టోబర్ 16వుదయం (ప్రతినిధి)** గద్వాల పట్టణంలోని బిజేపి పార్టీ కార్యాలయం (డికె. బంగ్లా) లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జిల్లా బిజేపి అధ్యక్షుడు రామాంజనేయులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ

బీసీ లకు న్యాయబద్ధంగా, చట్టబద్దంగా,రాజ్యాంగ బద్దంగా రావాల్సిన హక్కులను ముఖ్యమంత్రి అవగాహనలేమి వలన బీసీలను బొచ్చ పట్టుకొని రోడ్డుకీడ్చిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దని అన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను కాటికి పంపి, బీసీల పెరు చెప్పి ఓట్లు దండుకొని గద్దెనెక్కి బీసీల పేరుతో డ్రామా చేస్తూ ముస్లిం బీసీలు, హిందు బీసీలు అంటూ జనగణన చేసి హిందు బీసీ లను విభజించి పాలించి వారిలో వారినే కొట్టుకునేటట్టు చేశారు.అసెంబ్లీ లో బీసీ బిల్లు అంటూ అన్ని పార్టీలతో నేను బిల్లును పాస్ చేశానని చెప్పుకుంటూ డెడికేషన్ కమిషన్ ను ప్రజల ముందు ఉంచకుండా గవర్నర్ బీసీ బిల్లు ఆమోదముద్ర లభించకముందే,రాష్ట్రపతి బీసీ బిల్లు ను పాస్ చేయకముందే బీసీలకు 67% రిజర్వేషన్లు అంటూ స్థానిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ ద్వారా ఎన్నికలకు రాష్ట్ర ప్రజలను సిద్ధం చేశారు.మళ్ళీ దింట్లో లోసగులను అడ్డం పెట్టి మీ రెడ్డి జాగృతి వ్యక్తుల ద్వారా హై కోర్ట్ లో పిటిషన్ వేయించి ఎలాగైనా ఈ హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తుందని తెలిసి మళ్ళీ బీసీ సంఘాలను మభ్యపెట్టడానికి సుప్రీంకోర్టు వెళ్తున్నట్టు నటిస్తూ అక్కడ స్పెషల్ లివ్ పిటిషన్ పేరిట కేసు ఫైల్ చేసి అక్కడి తీర్పు కూడా ఈ రోజు వ్యతిరేకంగా వస్తే దాన్ని చూయించి,మా ప్రయత్నం మేము చేస్తున్నాం దీనికి కారణం బీజేపీ అంటూ కేంద్ర ప్రభుత్వం మీద ఆరోపణ చేసి చేతులు దులుపుకోవొచ్చు అనుకున్నారు.కాని మీకు ప్రజాక్షేత్రంలో ఇదే తెలంగాణ లో బీసీలే మిమ్ములను మీ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి అన్నది గుర్తుంచుకోండని అన్నారు. బీసీలను నమ్మకద్రోహం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రోబోయే స్థానిక ఎన్నికల్లో బొందపెట్టాలని బీసీ లకు అండగా ఉండాలని, తెలంగాణ భవిష్యత్ ముఖ్యమంత్రి బీసీలనే చేస్తామన్న బీజేపీ పార్టీకి అండగా నిలిచి బీసీ హక్కులను కాపాడుకుందాం గ్రామీణ స్థాయిలో బీజేపీ పార్టీని గెలిపిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ మెంబర్ బండల వేంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు రవి కుమార్ ఎక్బోటే, కేకే. రెడ్డి, శ్యాం రావ్,మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పాపి రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి)** ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం పెంచాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. గురువారం నాడు జిల్లా లోని తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు, సిబ్బందితో మాట్లాడి, ఫార్మసీలోని మందుల స్టాక్, రోగులకు అందిస్తున్న చికిత్స, రిజిస్టర్లు, రిపోర్టులు వంటి వివరాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కల్పించేలా కలెక్టర్ స్వయంగా తన రక్తపోటు (బిపి)ని పరీక్షించుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజల ఆరోగ్యం పట్ల వైద్యులు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ సందర్శించిన సమయంలో డాక్టర్ అందుబాటులో

# అయిజ తహాశీల్దార్ జ్యోతికి వినతిపత్రం

### బి అర్ ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య



**(అలంపూర్ అక్టోబర్ 16 వుదయం (ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీ ల విద్యార్థులు అందరు కలిసి బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో అయిజ మండల కేంద్రంకు కాలేజీ వసతి గృహాలను, డిగ్రీ కాలేజీని మంజూరు చేయాలని గురువారం రోజు ప్రధాన రహదారి రాయచూరు చౌరస్తా, తెలంగాణ చౌరస్తా ఎమ్మార్వో ఆఫీస్ వరకు విద్యార్థులు అందరూ కలిసి నిరసన ర్యాలీగా వెళ్లి తహాశీల్దార్ ఎన్.జ్యోతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ అయిజ మండల కేంద్రంలో 9 కాలేజీలు ఉన్నాయి. దాదాపు ప్రతి సంవత్సరం వెయ్యి మందికి పైగా విద్యార్థులు కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు కానీ ఇక్కడ ఇంతవరకు డిగ్రీ కాలేజ్ గాని విద్యార్థులకు కాలేజీ వసతి గృహాలు లేకపోవడం చాలా బాధాకరం దురదృష్టకరమైన పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చెశారు కాలేజీ వసతి గృహాలు లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ను మధ్యలోనే ఆపేస్తున్నారు.అదే కాలేజీ వసతి గృహాలు ఇక్కడ ఉంటే ఆ విద్యార్థి చక్కగా చదువుకోవడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. అదే విధంగా ఐజ మండలానికి దాదాపు 70 గ్రామాల అనుబంధం ఉన్నది, కానీ ఇక్కడ ఇంతవరకు డిగ్రీ కాలేజీ లేదు కాబట్టి డిగ్రీ కాలేజ్ కూడా మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇట్టి విజయం పై పలుమార్లు జిల్లా కలెక్టర్ కి కూడా విన్నవించడం జరిగింది ఇక్కడ తక్షణమే వసతిగృహాలను డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని తెలియజేయడం జరిగింది.కానీ ఇంతవరకు స్పందన లేదు అందుకే ఈరోజు విద్యార్థుల తరపున నిరసనలు చేపట్టి ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో తక్షణమే కచ్చితంగా వసతి గృహాలను డిగ్రీ కాలేజ్ ని ఏర్పాటు చేయాలి లేని పక్షంలో నిరాహార దీక్షలకు కూర్చుంటామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసి గౌడు, రాజు, అశోక్ గౌడ్, రామాంజనేయులు, ప్రవీణ్ ఆదికేశవ్, నరేష్, రమేష్, నరసింహ, నేత్ర , విద్యార్థులు దాదాపు 600 మంది పైగా పాల్గొన్నారు.

# విద్యార్థుల గైర్హాజర్‌పై ప్రధానోపాధ్యాయులు దృష్టిసారించాలి.. జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి)** జిల్లాలోని తెలకపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ జెడ్పీ హైస్కూల్‌ను గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన, బోధనా ప్రమాణాలను పరిశీలించారు. కలెక్టర్ పాఠశాల తరగతులను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. మొత్తం ఎంత మంది విద్యార్థులు పాఠశాలలో ఉన్నారో, వారిలో ఈరోజు ఎంతమంది హాజరయ్యారో తెలుసుకున్నారు. 126 మంది విద్యార్థుల్లో కేవలం 91 మంది మాత్రమే హాజరయ్యారని గుర్తించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయుడిపైనే ఉంటుంది. ప్రతి ఉపాధ్యాయుడు కూడా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకొని 100% హాజరు సాధించేలా చర్యలు తీసుకోవాలి, అని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 16 (వుదయం (ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమంను వేగవంతంగా పూర్తి చేయడం అధికారులు, ప్రధాన బాధ్యత అని అన్నారు. గురువారం ఆయన జిల్లా లోని తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ స్కీం కింద జరుగుతున్న ఇండ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇల్లు అనేది పేదల కలల ఇంటి పథకం. నిజమైన లబ్ధిదారులకే ఇళ్లు మంజూరు కావాలి. ఎవరైనా అనర్హులు ఎంపికైతే వారిని జాబితా నుండి వెంటనే తొలగించాలి, అని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిని గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయో, వాటిలో ఎన్ని పూర్తయ్యాయో, ఇంకా ఎన్ని ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతతో పాటు వేగంగా సాగాలని, మంజూరైన ఇళ్లు ప్రారంభించకుండా వదిలేస్తే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి అర్హుడు త్వరగా గృహం పొందేలా అధికారులు కృషి చేయాలి. పేదల గృహ కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం, అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ పనుల గురించి వివరించారు. కొన్ని ఇళ్లు వివిధ దశలో ఉన్నాయని, మరికొన్నింటిలో పనులు త్వరలో ప్రారంభమవుతాయని అధికారులకు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకిర్ ఆలీ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మరియు ఇంజినీరింగ్ విభాగ అధికారులు ఈ తనిఖీలో పాల్గొన్నారు.

# అయిజలో మినీ ఆర్టిసి బస్ డిపో ఏర్పాటు చేయాలి



**(అలంపూర్ అక్టోబర్ 16 వుదయం (ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలో త్వరలో మినీ ఆర్టిసి బస్ డిపో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, నాయకులు విద్యార్థులతో కలిసి ధర్నా చేయడం జరిగింది అనంతరం రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ బస్టాండ్ నుండి ప్రతిరోజు దాదాపు 150కు పైగా బస్సులు రాకపోకలు చేస్తున్నప్పటికీ, ఇక్కడి పరిస్థితి చాలా దారుణంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ బస్టాండ్ కేవలం అద్దెల ద్వారా సంవత్సరానికి డిసెంబర్ నెల నుండి దాదాపుగా కోటి రూపాయలకు పైగా ఆదాయం వస్తున్నప్పటికీ, ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేవన్నారు బస్టాండ్‌లో కేవలం 5 ప్లాట్‌ఫారమ్‌లు మాత్రమే ఉండటంతో తీవ్రమైన రద్దీ ఏర్పడుతుందని, వాటిని పెంచడంతో పాటు సీసీ రోడ్డు, ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు టాయిలెట్ సౌకర్యాలు ప్రయాణికుల కోసం షెల్టర్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే అయిజ మండలంలోని విద్యార్థులు గత నాలుగు సంవత్సరాలుగా సింధనూర్, మాన్ దొడ్డి తూము కుంట గట్టు రూట్లలో బస్సులు లేకపోవడం వల్ల చదువులో తీవ్ర ఇబ్బందులు పడుతూ చదువుకు దూరం అవుతున్నారు అని తెలిపారు విద్యార్థుల సమస్యలపై బీజేపీ సంఘీభావం ప్రకటించిందని కూడా పేర్కొన్నారు. అయిజలో మినీ ఆర్టిసి డిపో ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో అయిజ అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడే అవకాశం ఉందని ఇది ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయిజ బస్టాండ్ నుండి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు బస్సులు నడుస్తున్నప్పటికీ, ఎండ వానల నుంచి ప్రయాణికులకు తలదాచుకునే సదుపాయం కూడా లేని దుస్థితి ఉందని అన్నారు త్వరలో అయిజలో మినీ బస్సుడిపో ఏర్పాటు చేయాలి బస్టాండ్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు తక్షణమే ఏర్పాటు చేయాలి ఉన్న ఫ్లోట్ఫార్మ్ తొలగించి నూతనంగా జిల్లా కేద్రంలో ఏవిదంగా ఉందో అదే విధంగా నిర్మించాలి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అన్ని రూట్స్ లో బస్సులు తక్షణమే నడుపాలి ప్రయాణికుల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమానికి అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, అయిజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వీరయ్య చారి, ఖుషీ, రవి గౌడ్, నర్సింహా, దవలప్ప గౌడ్, తిమ్మప్ప గౌడ్, ప్రకాష్ గౌడ్ విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలో సంపాదించిన జ్ఞానం, ధైర్యం, వినయం, అంకితభావంతో ప్రపంచంలోకి అడుగుపెట్టాలి

### రాష్ట్ర గవర్నర్, పాలమూరు యూనివర్సిటీ ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ

**మహబూబ్ నగర్ 16 అక్టోబర్ వుదయం (ప్రతినిధి)**

యూనివర్సిటీలో సంపాదించిన జ్ఞానం, ధైర్యం, వినయం, అంకితభావంతో ప్రపంచంలోకి అడుగుపెట్టాలని, గ్రాడ్యుయేటర్లను సమాజం గొప్ప అంచనాలతో చూస్తుందని, మీరు మానవాళికి సేవ చేయడానికి ఈ గోడలకు అతీతంగా మీరు ఎంచుకున్న రంగాలలో రాణించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ వర్మ అన్నారు. గురువారం ఆయన పాలమూరు యూనివర్సిటీ నాల్గవ స్నాతకోత్సవ కారక్రమానికి అధ్యక్షత వహించారు. ముందుగా పాలమూరు విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియం వద్ద గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయి, జిల్లా ఎస్పీ జానకి, అదనపు కలెక్టర్లు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం లైబ్రరీ ఆడిటోరియంలో నిర్వహించిన నాల్గవ స్నాతకోత్సవానికి గవర్నర్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎన్ గ్రూప్స్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి కి గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. అలాగే 12 మందికి పీహెచ్ డీ అవార్డులను, 83మందికి గోల్డ్ మెడల్స్ ఆయన ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్, పాలమూరు విశ్వవిద్యాలయం ఛాన్స్ లర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ.. పాలమూరు విశ్వవిద్యాలయం నాల్గవ స్నాతకోత్సవం సందర్భంగా ఈరోజు మీ మధ్య ఉండటం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈరోజు కృషి ఫలించిన డాక్టోరల్ స్కాలర్లు, బంగారు పతక విజేతలు మరియు పట్టభద్రులైన విద్యార్థులందరినీ హృదయ పూర్వకంగా అభినందించారు. స్నాతకోత్సవం అంటే "సమావేశం" అని అర్థం. ఇది ఒక గంభీరమైన కానీ ఆనందకరమైన వేడుక, ఇది అభ్యాసాన్ని జరుపుకుంటుంది, పట్టుదలను గుర్తిస్తుందనీ, వారి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది మార్గదర్శకత్వం వహించిన ఉపాధ్యాయులను సత్కరిస్తుందని తెలిపారు. సమాజం మిమ్మల్ని గొప్ప అంచనాలతో చూస్తుంది, ఎందుకంటే మీరు మానవాళికి సేవ చేయడానికి ఈ గోడలకు అతీతంగా మీరు ఎంచుకున్న రంగాలలో రాణించాలి. మీరు ఇక్కడ సంపాదించిన జ్ఞానంతో, ధైర్యం, వినయం మరియు అంకిత భావంతో ప్రపంచంలోకి అడుగు పెట్టాలని సూచించారు. మీ విద్య ఇక్కడితో ముగియదు, ఎందుకంటే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనకు గుర్తు చేసినట్లుగా, "మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం కావాలి." జీవితాంతం కొనసాగాలి. "పిల్లలు ఉద్యోగాల కోసం కాదు, మనస్సు యొక్క జీవితాన్ని మొదటిసారి చూడటం కోసమే పాఠశాలకు వెళతారు" అని చెప్పిన అమితవ్ ఘోష్ మాటలను ఈ సందర్భంగా గవర్నర్ గుర్తు చేశారు. ఇది విద్య యొక్క నిజమైన స్ఫూర్తి: కేవలం ఉపాధికి సిద్ధం కావడం కంటే, ఊహను మేల్కొల్పడం మరియు జీవితాంతం ఉత్సుకతను రేకెత్తించడమే అన్నారు. భారతదేశ రేపటి జ్యోతి ప్రదర్శకులు మీరే అన్నారాయన. జ్ఞానార్థ ప్రవేశం ("నేర్చుకోవడానికి ప్రవేశించండి") మరియు సేవార్థ ప్రస్థానం ("సేవ చేయడానికి బయలుదేరండి") అనే గొప్ప సూక్తుల ద్వారా మార్గనిర్దేశం చేయబడుతుంది, ఇవి మీ ముందుకు ప్రయాణాన్ని ప్రకాశవంతం చేస్తాయని చెప్పారు. పాలమూరు విశ్వవిద్యాలయం, కేవలం ఒకటిన్నర దశాబ్దంలోనే, విద్యా మరియు మౌలిక సదుపాయాలలో ప్రశంసనీయమైన పురోగతిని సాధించింది, విశ్వవిద్యాలయాలు నిజంగా ఆధునిక భారతదేశ దేవాలయాలు అని నిరూపించాయని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం యొక్క కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాలు మిలియన్ ట్రీ ప్లాంటేషన్ డ్రైవ్, విలేజ్ అడాప్షన్ మరియు కనెక్ట్ ఛాన్సలర్ విద్యను ఆచరణలో చూపిస్తాయన్నారు. పీఎం ఉషా పథకం కింద రూ.100.00 కోట్లు పొందినందుకు పాలమూరు విశ్వవిద్యాలయాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ ఉన్నత విద్యా రంగంలో అగ్రగామిగా నిలిచే విజయం అని అన్నారు. న్యాక్ అక్రిడిటేషన్ యొక్క రెండవ చక్రం పూర్తి కావడం కూడా అంతే ముఖ్యమైనది, ఇది వైస్-ఛాన్సలర్, అధ్యాపకులు మరియు విద్యార్థుల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. ఉన్నత విద్య అనేది సామాజిక పరి వర్తనకు ఇంజిన్. ఇది మనల్ని చీకటి నుండి వెలుగులోకి నడిపిస్తుంది (తమసోమజ్యోతిర్గమయ), "జ్ఞానం మాత్రమే విముక్తినిస్తుంది" (స విద్యాయవిముక్తయే) అని ప్రకటిస్తుంది అని "జ్ఞానం ద్వారా బలాన్ని పొందుతాడు" (విద్యాయశక్తి) అని ధృవీకరిస్తుంది. మన విశ్వవిద్యాలయాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా, మన యువత హృదయాలలో తెలివితేటలను మాత్రమే కాకుండా స్థితిస్థాపకతను కూడా పెంపొందిస్తుందన్నారు. 21వ శతాబ్దపు ఈ జ్ఞాన యుగంలో, విశ్వవిద్యాలయాలు తమ లక్ష్యాన్ని పునర్నిర్వచించుకోవాలి,ఆవిష్కరణలను స్వీకరించాలి మరియు ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వం మరియు జాతీయంగా గర్వించదగిన జ్ఞాన ఆధారిత సమాజాన్ని నిర్మించాలని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయం తన అక్రిడిటేషన్ మరియు మూల్యాంకన వ్యవస్థలను పెంపొందించుకోవడానికి నిరంతరం కృషి చేయాలి, ఎందుకంటే ఒక విశ్వవిద్యాలయం యొక్క విశ్వసనీయత అది అందించే డిగ్రీలపై మాత్రమే కాకుండా, విద్యా దృఢత్వం, నాణ్యతా ప్రమాణాలు మరియు జ్ఞానం మరియు వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో అది నిలబెట్టే విలువలపై ఆధారపడి ఉంటుందన్నారు. విశ్వవిద్యాలయాలు విద్యాపరంగా మించి ఎదగాలి మరియు సమాజానికి అర్థవంతంగా దోహదపడాలి. ఈ స్ఫూర్తితో, పాలమూరు విశ్వవిద్యాలయం 'ఏక్ పెడ్ మా కే నామ్' అనే జాతీయ ప్రచారాన్ని చురుకుగా ముందుకు తీసుకెళ్లాలని, దానిని తెలంగాణలో ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని ఆయన కోరారు. తల్లి పేరిట ఒక చెట్టును నాటడం అనేది పర్యావరణ పరిరక్షణ చర్య మాత్రమే కాదు, తరాలు మరియు ప్రకృతి మధ్య బంధానికి లోతైన భావోద్వేగ వ్యక్తీకరణ కూడా. అమితవ్ ఘోష్ శక్తివంతంగా చెప్పినట్లుగా, "వాతావరణ సంక్షోభం సంస్కృతికి, అందువలన ఊహకు కూడా ఒక సంక్షోభం." మన యువత పర్యావరణ మరియు సాంస్కృతిక నాయకత్వం రెండింటికీ విజేతలుగా ఎదగాలి అని తెలిపారు. నేటి యువతలో ఎక్కువ మంది రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను పొందుతున్నారని స్పష్టంగా తెలుస్తుంది. దీని అర్థం పాలమూరు విశ్వవిద్యాలయం వంటి సంస్థలు లక్షలాది మంది ప్రజల భవిష్యత్తును రూపొందించే లోతైన బాధ్యతను కలిగి ఉన్నాయన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం తన విద్యా సంస్కృతి, మౌలిక సదుపాయాలు మరియు వ్యాప్తిని మెరుగుపరచడం ద్వారా, యువ మనస్సుల భవిష్యత్తును మరియు తద్వారా దేశ పురోగతిని నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగలదు. విశ్వవిద్యాలయాలు విద్యార్థుల మానసిక మరియు




నైతిక శ్రేయస్సుకు సంరక్షకులుగా కూడా పనిచేయాలని నేను నొక్కి చెప్పాలి. పెరుగుతున్న మాదకద్రవ్య దుర్వినియోగ ముప్పు యువత ఆత్మకే ముప్పుగా పరిణమిస్తోంది. ఈ సందర్భంలో, విశ్వవిద్యాలయాలు అవగాహన కల్పించాలి, మార్గదర్శకత్వం అందించాలి మరియు విద్యార్థులు ఆరోగ్యకరమైన, ఉద్దేశపూర్వక మరియు సంతృప్తికరమైన జీవితాలను గడపడానికి స్థితిస్థాపకత. అభ్యాసాన్ని వ్యాప్తి చేయడానికి మించి, విశ్వవిద్యాలయాలు పరిశోధన మరియు ఆవిష్కరణల ద్వారా కొత్త జ్ఞానాన్ని సృష్టించాలి, పరిశ్రమ మరియు ప్రభుత్వంతో సంబంధాలను బలోపేతం చేయాలి మరియు జవాబుదారీగా మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉండటానికి ఉత్తమ పద్ధతులను అవలంబించాలన్నారు. భారతదేశ యువతలోని సృజనాత్మకతను వెలికితీసే లక్ష్యంతో రూపొందించిన జాతీయ విద్యా విధానం దార్శనికతను నేను ఎంతో అభినందిస్తున్నాను. మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెప్పినట్లుగా, "ఒక దేశం యొక్క నిజమైన బలం దాని యువత విద్యలోనే ఉంది." జీజీయ బాయి గొప్పతనాన్ని తల్లులు మరియు ఉపాధ్యాయులు ఇద్దరూ పెంచుతారని చరిత్ర మనకు బోధిస్తుందనీ తెలిపారు. శివాజీని ధైర్యం మరియు న్యాయంతో తీర్చిదిద్దారు మరియు డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఎల్లప్పుడూ తన శాస్త్రీయ కలను రగిలించినందుకు తన గురువు శ్రీ ఇయాదురై సోలమన్‌కు ఘనత ఇచ్చారని చెప్పారు. ఈ చిరస్మరణీయ రోజున, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్, డీన్‌లు, అధ్యాపకులు, సిబ్బంది మరియు అన్నింటికంటే ముఖ్యంగా పట్టభద్రులవుతున్న విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజ్ఞాన దేవాలయం జ్ఞానం మరియు సేవకు నిలయంగా ప్రకాశిస్తూనే ఉండాలని ఆకాంక్షించారు. అంతకు ముందు ముఖ్య అతిథి %మీచీ% గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్, వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ మన్నే సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు మీతో ఉండటం నాకు అపారమైన ఆనందాన్ని మరియు లోతైన గౌరవాన్ని ఇస్తుంది. ఒక విశ్వవిద్యాలయం యొక్క విద్యా జీవితంలో అత్యంత పవిత్రమైన సందర్భాలలో ఒక స్నాతకోత్సవం ఒకటి. ఇది విద్యార్థుల విజయాలకు మాత్రమే కాకుండా, వారిని మార్గనిర్దేశం చేసి, పెంచి పోషించిన ఉపాధ్యాయులు, మార్గదర్శకులు మరియు కుటుంబాల అవిశ్రాంత అంకితభావానికి కూడా ఒక వేడుక అని తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయం యొక్క నాల్గవ స్నాతకోత్సవం సందర్భంగా ఈ రోజు ఇక్కడకు రావడం నాకు నిజంగా గౌరవంగా మరియు ఆనందంగా ఉంది, %మీచీ% గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్‌గా మాత్రమే కాకుండా ఈ నేల పుత్రుడిగా కూడా. చారిత్రాత్మకంగా పాలమూరు అని పిలువబడే మహబూబ్‌నగర్ నా ప్రయాణాన్ని, విలువలను తీర్చిదిద్ది, నాలో కృషి, స్థితిస్థాపకత మరియు దృఢ సంకల్పాన్ని నింపింది. ఒకప్పుడు వలసలకు ప్రసిద్ధి చెందిన ఈ భూమి ఇప్పుడు విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు పరిశ్రమలలో పురోగతికి గుర్తింపు పొందుతోంది. పాలమూరు విశ్వవిద్యా లయం ఈ పరివర్తనకు చిహ్నంగా నిలుస్తుంది, ప్రతిభను పెంపొందిస్తుంది మరియు యువత భవిష్యత్తులోకి ఆత్మవిశ్వాసంతో అడుగు పెట్టడానికి శక్తినిస్తుంది అని తెలిపారు. ఈ జిల్లా నుండి వచ్చిన వ్యక్తిగా, దాని అభివృద్ధికి తోడ్పడటం గౌరవం మరియు బాధ్యత రెండూ. పాలమూరు భవిష్యత్తు నేడు పట్టభద్రులవుతున్న యువ గ్రాడ్యుయేట్ల చేతుల్లో ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను. విద్య, నైపుణ్యాలు మరియు ఆవిష్కరణలతో, మీరు మీ స్వంత జీవితాలను మాత్రమే కాకుండా ఈ ప్రాంతం యొక్క విధిని కూడా రూపొందించే శక్తిని కలిగి ఉన్నారు. మహబూబ్‌నగర్ జ్ఞానం, అవకాశాలు మరియు శ్రేష్ఠతకు కేంద్రంగా ఎదగాలని నా కల, ఇక్కడ మన యువత తమ సంస్కృతిలో లోతుగా పాతుకుపోయి ప్రపంచ శిఖరాలను సాధించగలరనీ ఆశా భావం వ్యక్తం చేశారు. ఇది మీ క్షణం, మీ కృషి, పట్టుదల మరియు స్థితిస్థాపకతకు పరాకాష్ట. మీరు ఈ పోర్టల్స్ నుండి బయటకు అడుగు పెట్టినప్పుడు, మీరు కేవలం డిగ్రీలను మోసుకెళ్లరుబీ మీరు కలలు, ఆకాంక్షలు మరియు బాధ్యతలను మోసుకెళ్లారు. మీ జ్ఞానం, విలువలు మరియు ధైర్యాన్ని పరీక్షించడానికి ప్రపంచం మీ కోసం ఓపెన్ చేతులతో ఎదురుచూస్తోందని చెప్పారు. కానీ విజయం ఎప్పుడూ వ్యక్తిగత విజయాల ద్వారా మాత్రమే కొలవబడదని గుర్తుంచుకోండి. నిజమైన విజయం తిరిగి ఇవ్వడంలో ఉంది: మీ తల్లిదండ్రులను గర్వపడేలా చేయడం, మీ అల్మాను గౌరవించడం. సమాజం మరియు దేశం యొక్క పురోగతికి తల్లి, మరియు దోహదపడటం. మీలో ప్రతి ఒక్కరూ పాలమూరు విశ్వవిద్యాలయానికి రాయబారులు. జీవితం మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళుతుందో, దాని పేరును గౌరవం, సమగ్రత మరియు గర్వంతో తీసుకెళ్లాలని ఆయన సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయం యొక్క అద్భుతమైన పురోగతిని చూడటం నాకు చాలా ఆనందంగా ఉంది. దాని అనుబంధ కళాశాలలలో దాదాపు 40,000 మంది విద్యార్థులతో, ఇది ఈ ప్రాంత విద్యా హృదయ స్పందనగా మారింది. దాని ప్రధాన క్యాంపస్ మరియు మూడు జిల్లా పీజీ కేంద్రాలలో, విశ్వవిద్యాలయం ఇప్పుడు 24 విద్యా కార్యక్రమాలను అందిస్తోంది, తెలంగాణలో ఉన్నత విద్యను సుసంపన్నం చేస్తోంది మరియు దాని యువత ఆకాంక్షలను తీరుస్తోంది. విశ్వవిద్యాలయం యొక్క ఇంజనీరింగ్ మరియు లా కాలేజీల స్థాపన, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా బి.ఫార్మసీ ప్రోగ్రామ్ గుర్తింపు, నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ ద్వారా ఎం.ఎడ్. ప్రోగ్రామ్ ఆమోదం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లా కోర్సుల గుర్తింపు, మరియు %ూ×జుజు% నుండి ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ ఆమోదం వంటి ఇటీవలి మైలురాళ్లకు నేను అభినందిస్తున్నాను అని అన్నారు. ఈ విజయాలు సాధించిన పురోగతిని మాత్రమే కాకుండా, ఉజ్వల భవిష్యత్తు యొక్క వాగ్దానాన్ని కూడా ప్రతిబింబిస్తాయన్నారు. గత దశాబ్దంలో, పాలమూరు విశ్వవిద్యాలయం అభ్యాసం మరియు ఆవిష్కరణలకు ఒక శక్తివంతమైన కేంద్రంగా అభివృద్ధి చెందిందని, మరీ ముఖ్యంగా, ఇది నిజంగా ముఖ్యమైన అభ్యాసం, ఆవిష్కరణ, నాయకత్వం, స్వేచ్ఛ, వ్యక్తిగత ఎంపిక మరియు సామాజిక బాధ్యత విలువలను స్వీకరించింది.

# దృఢమైన సమాజం కోసం నిబద్ధతతో విధులు నిర్వహించాలి

♦ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు




జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి): అంగన్వాడీ సిబ్బంది నిబద్ధతతో తమ విధులు సక్రమంగా నిర్వహిస్తే దృఢమైన సమాజం ఏర్పడుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు గురువారం మహదేవపూర్ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ రాధిక రెడ్డి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం మహాదేవపూర్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసి శ్రీమంతములు అన్నప్రాసన అక్షరాభ్యాసములు చేయించి.పాఠశాల పిల్లలకు వ్యాస రచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజబాబు మాట్లాడుతూ పోషణ ఆహార దినోత్సవం మరియు పోషణ మాసము గురించి వివరించారు ఆరోగ్యవంతమైన శిశువులను తయారు చేసే బాధ్యత అంగన్వాడీ టీచర్స్ పైన ఎక్కువగా ఉంది ప్రతి ఒక్కరు కూడా నిబద్ధతతో పనిచేయాలని పోషణ లోపం లేకుండా తీర్చిదిద్దే బాధ్యత టీచర్స్ తీసుకోవాలని అన్నారు అదే క్రమంలో సిడిపిఓ రాధిక రెడ్డి మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు సమతుల్య పోషకాహారము గురించి వివరించారు అలాగే ప్రతి గర్భిణీ కూడా రక్తహీనతతో బాధపడకుండా 12.5 ఉండేలా చూసుకోవాలి అని మొలకలు చిరుధాన్యాలతో కూడిన ఆహారం తప్పనిసరి తీసుకోవాలని అలాగే పాలు గ్రుడ్డు తప్పనిసరిగా ఆహారంలో ఉండాలి అని గర్భిణీ బాలింతలు ఐరను ప్రోటీన్ ఫుడ్ తీసుకోవాలి. ప్రతి గర్భిణీ కూడా డెలివరీ అయ్యేవరకు 10 నుంచి 12 కేజీల బరువులు కచ్చితంగా పెరగాలని అప్పుడు బేబీ చాలా ఆరోగ్యవంతమైన శిశువుగా పుట్టడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే విశ్రాంతి తప్పకుండా తీసుకోవాలని తెలిపారు కిషోర బాలికలు కాబోయే తల్లులు కాబట్టి ఏ ఒక్క బాలికలో కూడా రక్తహీనత ఉండకూడదని. వారు తీసుకునే ఆహారంలో కచ్చితంగా చిరుధాన్యాలను మొలకలను భాగం చేసుకోవాలని అన్నారు. వెయ్యి రోజుల ప్రాముఖ్యతను ( గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లల గురించి వివరించారు 14 నుండి 18 సంవత్సరంల పిల్లలకి మా అంగన్వాడీ సెంటర్స్ లో ఇందిరమ్మ అమృతం ద్వారా పల్లి పట్టిని నెలకు 30 చొప్పున ఇవ్వడం జరుగుతుందని రక్తహీనతను దూరం చేసుకోవాలని వాటిని కచ్చితంగా తీసుకొని రక్తహీనతను దూరం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ సుస్మిత,స్కూల్ హెచ్ఎం ప్రభాకర్,సూపర్వైజర్స్ నాగరాణి, శివరాణి, రమాదేవి,వీణ పోషన్ అభియాన్ బిసి స్వప్న , చైల్డ్ కోఆర్డినేటర్ తిరుపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను పాటించాలి

♦ కలెక్టర్ స్నేహ శబరీష్





క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

హనుమకొండ, అక్టోబర్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ: జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్ లు, ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఐఎంఏ, తానా, గైనకాలజిస్ట్ అసోసియేషన్, డెంటల్, ఆయుర్వేదిక్, హోమియో, యునాని, ఫిజియోథెరపి అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు క్లినిక్ లు, ఆసుపత్రుల ఏర్పాటు, నిర్వహణ, అనుమతులు, ఫీజుల పట్టిక, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దని, చట్టం నియమాలకు అనుగుణంగా నిర్వహించడంలో అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిపై తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రిల వద్ద సరైన పార్కింగ్ స్థలం ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు చూసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ను తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వబడతాయన్నారు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి ( పి సి బి ) మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీ లో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యే విధంగా పెద్ద అక్షరాల( క్యాపిటల్ లెటర్స్)తో చీటీలో వైద్యులు తప్పనిసరిగా రాయలన్నారు. ప్రతి ఆసుపత్రిలో వైద్య సేవల రుసుమును తెలియజేసే విధంగా ఛార్జీల పట్టిక ప్రదర్శించాలన్నారు. సమావేశంలో చర్చించిన విధంగా ఛార్జీ ల పట్టిక ప్రదర్శనతో పాటు, క్యాపిటల్ లెటర్స్ తో ప్రిస్క్రిప్షన్ రాసే విధంగా ఐఎంఏ, తానా అసోసియేషన్ల సభ్యులకు తెలియజేస్తామని ఆ అసోసియేషన్ల ప్రతినిధులు కలెక్టర్ కు సమాధానమిచ్చారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జిమ్ సెంటర్లు, అవసరమైన ఇతర చోట్ల సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి తెలియజేస్తూ శిక్షణ ఇవ్వడానికి అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్యాంశాలకు సంబంధించి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ విషయమై అసోసియేషన్ లప్రతినిధులు స్పందిస్తూ ఆరోగ్య అంశాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటామని తెలియజేశారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాధిక, ఐడిఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రీతం రెడ్డి, ఆయుర్వేదిక్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్, హోమియో అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుధాకర్ రావు, ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రతినిధి సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, డెమో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు పూర్తి చేయాలి

• జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సత్య శారద

వరంగల్, అక్టోబర్ 16(వుదయం జిల్లా ప్రతినిధి) :వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.గురువారం వరంగల్ లో నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ను కలెక్టర్ సందర్శించి సంబంధిత అధికారులతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా భవనంలోని సివిల్, ఎలక్ట్రికల్ పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ప్రతి అంతస్తు లోని నిర్మాణ స్తితి గతులను తెలుసుకొని, అట్టి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, వైద్య పరికరముల అమరికను మరియూ మంచినీటి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, మురుగు నీటి పారుదల తదితర గురించి తెలుసుకున్నారు. వివిద శాఖాధిపతులలో వారి శాఖలకు కేటాయించిన స్థలములో మార్పులు మరియి ఇతర అవసరాల గురించి చర్చించారు.ప్రతి దశలో పనుల పురోగతిని తనిఖీ చేస్తూ, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో యం. జి. యం. హాస్పటల్ సూపరింటెండెంట్ కిషోర్, కెఎం సి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఆర్. ఎం. వోలు, వివిధ విభాగాల అధిపతులు, ఆర్.& బి డిపార్ట్మెంట్ ఇజనీర్లు, ఎల్ & టి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం



మంథని ఈనెల 18వ తేదీన బీసీ బంద్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్ లాల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు సంయుక్తంగా తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందుకు బహుజనసేన తరఫున పూర్తి మద్దతిస్తున్నట్లు ఆయన తెలిపారు. సామాజిక న్యాయం కోసం ఎల్లప్పుడు ముందుంటామని, సామాజిక న్యాయం జరగాలంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాల్సిందేనని ఆయన పేర్కొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవాలను సద్వినియోగం చేసుకోవాలిహో

–చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం అర్రోజు విజయ్ కుమార్హో



పెద్దవంగర, అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): విద్యార్థులు నిత్యం ఉన్నత లక్ష్యంతో చదవాలని చిట్యాల కాంప్లెక్స్ హెచ్ఎం అర్రోజు విజయ్ కుమార్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణీ తొర్రూరు ఆధ్వర్యంలో చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం ఆల్ ఇన్ వన్ లు, ఎన్ఎంఎంఎస్ కు సంబంధించిన మెటీరియల్, స్టేషనరీ, ప్యాడ్స్ అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణీ అధ్యక్షురాలు శ్రీదేవి రెడ్డి తో కలిసి హెచ్ఎం మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణీ వారు ప్రతి సంవత్సరం పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. వారు మా పాఠశాలకు అందిస్తున్న సేవలు ప్రశంసానీయం అని కొనియాడారు. త్వరలో వారు పాఠశాలకు రూ. 10 వేల విలువైన మోత్ ఇస్తామని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. లయన్స్ క్లబ్ దాతృత్వాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని, వాటిని సాధించేందుకు విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సేవా తరుణీ సెక్రెటరీ పద్మావతి, లయన్ ఉమా రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, కోటేశ్వర్, సురేందర్, యాకన్న, ప్రభాకర్, మల్లేశం, కరుణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన



జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 16(వుదయం ప్రతినిధి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా నేడు మల్హార్ మండలంలో ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని మల్హార్ మండల ఇంచార్జ్ బెల్లంపల్లి సురేష్ మాదిగ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు భారత రాజ్యాంగంపై గౌరవం లేకుండా భారత రాజ్యాంగాన్ని అవమానపరిచేలా ఒక వర్గం చేసిన తీరుగా భావిస్తామని అన్నారు భారతదేశ లౌకిక దేశమని భారత దేశంలో ప్రతి కులానికి ప్రతి మతానికి స్వేచ్ఛ ఉందని కేవలం దళిత వర్గాల సంబంధించిన వ్యక్తులనే టార్గెట్ చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నత అధికారులపై ఉందని తక్షణమే సుప్రీంకోర్టు సీజేపై జరిగిన సంఘటన ప్రభుత్వాలు సీరియస్ గా తీసుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అదే కాకుండా ఈ మండలంలో నూతనంగా హడహాక్ మండల బాధ్యులుగా ఇందారపు సిద్ధును నియమించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో హడాహాక్ మండల బాధ్యులు ఇందారపు సిద్దు చింతకుంట సదానందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలకు పరిష్కారం



రాయపర్తి అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి ): రైతంగ విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలంబాట కార్యక్రమం చేపట్టినట్లు వర్ధన్నపేట ఏడి నటరాజ్ తెలిపారు. గురువారం మండలం రాయపర్తి సెక్షన్ లోని మహబూబ్ నగర్ ఎస్ ఎస్2 100కేసీఎ ట్రాన్స్ఫర్ మరమ్మతులు జిల్లానున్నచోట మిడిల్ పోల్ లు ఓవర్ లోడ్ ఉన్న దగ్గర నూతన 25 కేవీఎ ట్రాన్స్ఫర్ ఏర్పాటు వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రైతులతో భద్రత గురించి వివరించారు ss183& 184 ఈ యొక్క డీటీఆర్ లో ప్రమాదకరంగా సమస్యలను గుర్తించి పరిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లైన్ మెన్ వెంకన్న, ప్రవీణ్ రాజశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగురాలి పూచ్చిపోయిన దంతాల తొలగింపు

–పలువురి ప్రశంసలు అతని సొంతం.

–వర్ధన్నపేట డి సి హెచ్ యస్ దంత వైద్యులు భరత్ రెడ్డి.



వర్ధన్నపేట అక్టోబర్ 16 ( వుదయం ప్రతినిధి ): వర్ధన్నపేట పట్టణ కేంద్రం ఏరియా హాస్పిటల్ లో దంత వైద్యులు డాక్టర్ భరత్ రెడ్డి తన వృత్తి రీత్యా పేదలకి కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తూ, పలువురి ప్రశంసలు పొందుగుతున్నారు. గురువారం ఒక అంగవైకల్యూరాలు దంతాలు పూర్తిగా క్షీనించి పోగా ఆమెకి పలు పరీక్షలు నిశ్నిత వైద్యుల సమక్షంలో బి పి,రక్త, మూత్ర తదితర పరీక్షలు చేసిన అనంతరం పగిలిన దంతాలని తొలగించి పట్టణ ప్రజల, నాయకుల,ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ, ఇటువంటి అనుభవజ్ఞులైన డాక్టర్ అందుబాటులో ఉండడం ఏరియా హాస్పిటల్ కి గర్వకారణమని వీరి సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకుని అధిక ఖర్చులని నియంత్రించుకోవాలని తెలిపారు.

# కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత



వెంకటాపురం అక్టోబర్ 16 (వుదయం ప్రతినిది): మండలంలోని కాఫేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామ ప్రాంతంలో వరద బాధితులకు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ నిత్యవసర సరుకులు పంపిణీ 350 కుటుంబాలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం మండల తాసిల్దార్ వేణుగోపాల్ వెంకటాపురం మండల పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ . హాజరైనారు వెంకటాపురం తాసిల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ చేసే సేవలను పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థను ఇక ఎన్నో సేవలు అందించాలని కోరడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో ప్రజలకు అనేక విధాలుగా సహాకారాలు అందిస్తున్న కాఫేడ్ సంస్థకు అభినందించారు సొసైటీ చైర్మన్ చిడం మోహన్ రావు మాట్లాడుతూ కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ 2002సంవత్సరంలో ప్రారంభించినారు ఏజెన్సీ ఏరియాలో ప్రాంతంలోఉపయోగపడే వివిధ పథకాలు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుంది అని కొనియాడినారు అలాగే వెంకటాపురం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు మాట్లాడుతూ కాఫేడ్ సంస్థ మొట్టమొదటిసారిగా గ్రామంలోని పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి మహిళలకు వాళ్ల సంతకాలు పెట్టే విధంగా నేర్పించడం జరిగింది అలాగే గ్రామంలోని బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ సేవలు చేయడం జరిగింది ఈసేవలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు గారిని అభినందించినారు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ యింకా ఎన్నో సేవలు చేయాలని చెప్పినారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ గొంది హనుమంత్. వెంకటాపురం వాజేడు మండల యానిమేటర్స్ ప్రశాంత్ నరేష్ ప్రసాద్ ఇందిరా సుజల పద్మ భాస్కర్ స్వరూప రమాదేవి కిషోర్ ప్రజలు వెంకటాపురం మండల టిఆర్ఎస్ నాయకుడు గుడపర్తి నరసింహా మూర్తి . మురళి మురళి కాంగ్రెస్ నాయకుడు మురళి ఫాధర్ ఇనరెడ్డి . ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా పాల్గొనడం జరిగింది

# విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సాధించాలి

♦ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మోటివేషనల్ స్పీకర్ దామోదర్.






ఖానాపురం, అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): విద్యార్థినీ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సాధించి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే ఉన్నత శిఖరాలను ఈజీగా అధిరోహిస్తారని సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ మోటివేషనల్ స్పీకర్ సైకాలాజిస్ట్ కజాంపురం దామోదర్ విద్యార్థులకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామజిక సంస్కార విద్యావికాన ప్రేరణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ, విద్యార్థులయొక్క ఉత్తమమైన అలవాట్లే విద్యార్థులు కోరుకున్న స్థితికి చేరుసారుస్తాయని తెలుపుతూ, విద్యార్థులకు ఇంటర్మీడియేట్ స్థాయి ఎంతో కీలకమైనదాని అసాంఘిక కార్యకలాపాలవైపు చూడకుండా తమకు ఏర్పడే ఉద్వేగాలను నియంత్రించుకుంటూ తాము ఏర్పరుచుకున్న గోల్ ను చేరుకొకోవడానికి విద్యార్థులు ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డి సదానందం, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, అధ్యాపకులు డి సదానందం, ఆర్ రవికుమార్, పి సదానందం, విజయ్ కుమార్, ఎమ్ తిరుపతమ్మ, బి సంజీవ, కె రమాదేవి, ఎన్ రాజేష్, టి శోభ, నాగశ్రీ,, అనిల్, కేశవరెడ్డి, లైబ్రేరియన్ సుధీర్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్నీ పరామర్శ

–కాకులమర్రి బిప్రదీప్..



ఏటూరునాగారం అక్టోబర్ 16 (వుదయం ప్రతినిది): మండలానికి చెందిన తాండ్ర రాములు ఎండి ముస్తఫాగ తల్లి ఎండి మహరున్ బి అనారోగ్య కారణంతో వారంరోజుల క్రిందట మరణించడం జరిగింది . విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మృతుని కుటుంబాన్ని పరమర్శించాలని, మండల పార్టీని ఆదేశించడం జరిగింది.ఆదేశాల మేరకు కాకులమర్రి ప్రదీప్ రావు , మృతుల ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.అనంతరం వావిలాల నర్సింగరావు కొద్ది రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో కాలు విరగడం వైద్య ఖర్చు నిమిత్తం వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందిఈ కార్యక్రమంలో తాడూరి రఘు, సప్పిడి రాంనర్సయ్య, కాకులమర్రి భాస్కర్ బాబు గారు, కుమ్మరి చంద్రబాబు, బాస పుల్లయ్య, వావిలాల పోశయ్య, ఎస్.కె ఖలీల్, జాడి బోజారావు, పర్వతాల ఎల్లయ్య, చిప్ప నాగరాజు, కాళ్ళ రామకృష్ణ, బట్టు రమేష్, దేపాక శ్రీరామ్, దడిగల లక్ష్మణ్, వావిలాల కిషోర్, ఎర్రల సారయ్య, వావిలాల రామ్ నర్సయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహా రుద్ర యాగ సకల నదీ తీర్థ సంగ్రహణ యాగశాల సంప్రోక్షణ కార్యక్రమం.



పరకాల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రము శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించదలచిన కార్తీక మాస మహా రుద్రయాగం ను పురస్కరించుకొని యాగశాల సంప్రోక్షణ కార్యక్రమమును ఘనంగా నిర్వహించదలచినట్లు అర్చకులు కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ, ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు మహా రుద్రయాగ సమితి అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్, కన్వీనర్ గందె రవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... పరకాల పట్టణంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా సకల జనులంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో విద్యా ఉద్యోగ ప్రాప్తితో సౌఖ్యంగా ఉండాలనే నేపథ్యంతో కార్తీక మాస మహా రుద్ర యాగమును నవంబరు మూడవ తేదీ సోమవారం రోజున నిర్వహించుటకుగాను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగానే నేడు శుక్రవారం రోజున ఉదయము 6:35 నిమిషాలకు వేదమంత్రోచరణలతో నూట ఎనిమిది కలశములతో సకల నదీ తీర్థ సంగ్రహణ పూర్వక యాగశాల సంప్రోక్షణ కార్యక్రమమును అత్యంత వైభవంగా నిర్వహించుటకుగాను భక్తులు సహకరించి అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహము పొందాలని కార్తీక మాస మహా రుద్రయాద సమితి కోరడమైనది.

# పల్లె నుంచి పట్నం వరకు యువత ఆదర్శంగా ఉండాలి

–రహదారిపై గుంతలు పూడ్చిన యువత

–శ్రీ ముత్యాలమ్మతండ యువనాయక్ యూత్ ఆర్గనైజేషన్.

–హెడ్ కానిస్టేబుల్ రమేష్.



ఖానాపురం, అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి):పల్లె నుంచి పట్నం వరకు యువత ప్రతిపనులలో చేయూతనిస్తూ ముందుకు వెళ్ళినప్పుడే పల్లె నుంచి పట్నం వరకు అభివృద్ధి చెందుతుందని హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపారు.మండలంలోని అశోక్ నగర్ సైనిక్ స్కూల్ శివారు వద్ద రహదారిపై ఏర్పడ్డ భారీ గుంతలను శ్రీ ముత్యాలమ్మతండ యువనాయక్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోని పోలీస్ శాఖ వారి సమక్షంలో యువత గుంతలను పూడ్చి రోడ్డును సాదును చేశారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని యువత ఆయా సంఘాల వారు ఇదే తరాహాలో ముందుకు వచ్చి చిన్న చిన్న కార్యక్రమాలను నిర్వహించినప్పుడే పల్లెలు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని దేశానికి యువత ఆదర్శంగా నిలబడాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జంపయ్య, కానిస్టేబుల్స్ సీతారామరాజు, వీరస్వామి, శ్రీ ముత్యాలమ్మతండా యూవనాయాక్ యూత్ ఆర్గనైజయింగ్ సభ్యులు భానోత్ ఈరియా, సురేష్, బి అనిలకుమార్, అజ్మీర మంగ్య, బి విగ్నేష్, ఆనంద్, జాటోత్ వీరన్న, న్ జెంత తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ పై అవగాహన అవసరమం

♦ కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద,అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): ఐడిఓసి సమావేశము హాలు నందు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ (కార్డియో పల్మోనరీ రిసిసిటేషన్) సి పి ఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ప్రజల జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణాపాయ స్థితి నుండి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 120 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం (120:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లాలో ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంపై గ్రామాలలో మరియు పట్టణాలలో అందరిలోనూ సి పి ఆర్ పై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ స్వయంగా చేతులతో సీపీఆర్ విధానాన్ని చేసి చూపించారు. దీని ప్రాధాన్యతను అధికారులకు వివరించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ నిఖిల్ ,డాక్టర్ నిరోషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు. అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్, వైద్యాధికారులు సిపిఆర్ ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మంగీ లాల్ , జిల్లా వైద్య అధికారి డాక్టర్ పవిత్ర , డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీందర్ యాదవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- బిఎల్ఓ లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి...
- ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి...
- ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ
- పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి

జగిత్యాల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జగిత్యాల మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్ శ్రీనివాస్ శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు బూత్ స్థాయి అధికారుల నియామకం నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలన్నారు ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలన్నారు జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బిఎల్ఓ) నియామకం పూర్తి కావాలని బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలన్నారు నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు అనంతరం వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులతో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంత మంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలన్నారు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలన్నారు

ఈ సమావేశంలో జగిత్యాల మెట్ పెల్లి రెవెన్యూ డివిజన్ అధికారులు మధుసూదన్ శ్రీనివాస్ శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి తదితరులు పాల్గొన్నారు






# బీసీల హక్కుల సాధనకై రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి...

**బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ**



కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ గాంధీ రోడ్ లో గల ఎస్ ఎస్ కె (ఖత్రి) భవన్లో గురువారం బీసీ సంఘం నాయకుల సమావేశం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 శనివారం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందుకు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు బీసీలకు దక్కాల్సిన వాటా బీసీలకు అందజేయాలని పట్టణ పరిసర గ్రామాల ప్రజలు బిసి విద్యార్థి యువజన సంక్షేమ సంఘం అభ్యర్థులు అందరు బందులో పాల్గొని బీసీ రిజర్వేషన్లను అందిపుచ్చుకోవాలని పట్టణంలోని వ్యాపార గానికి సంస్థలు విద్యాసంస్థలు బస్సులు బ్యాంకులో స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని కోరారు బీసీ బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని బీసీలందరూ సంఘటితంగా ఉండి బందులు విజయవంతం చేయాలని కోరారు ఇట్టి సమావేశంలో చిన్న విశ్వనాథం చింతా భూమేశ్వర్ విజయ మమత సుతారి రాములు రాజేశం నంద వెంకటేశ్వర్ గట్ల నరేష్ కే రాజేశం ఎన్ గంగాధర్ బాలే అజయ్ బీసీ కుల సంఘాల నేతలు బీసీ జయసి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బాణాసంచా విక్రయాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి దమ్మపేట పోలీస్



దమ్మపేట అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): దీపావళి పండుగ సందర్భంగా దమ్మపేట పోలీస్టేషన్ పరిధిలో తాత్కాలిక టపాకాయల దుకాణాలు నెలకొల్పదలచిన వ్యాపారులు పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొని ముందస్తుగా అనుమతి పొందవలసిందిగా, దమ్మపేట ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.దీనికి సంబంధించిన ఇతర వివరాలు మరియు మార్గదర్శకాలు కోసం పాల్వంచ సబ్ డివిజనల్ పోలీస్ అధికారిని సంప్రదించవలసిందిగా కోరారు.అలాగే ఎటువంటి అనుమతి లేకుండా టపాకాయల దుకాణాలు నెలకొల్పిన వారు పట్ల ఎక్స్ప్లసివేస్ యాక్ట్ 1884 మరియు రూల్స్ 1933 (సవరణ 2008) ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. టపాకాయల దుకాణాదారులు తప్పక పాటించవలసిన నిబంధనలు : టపాకాయల దుకాణాలు ఖాళీ ప్రదేశాలలో మాత్రమే నెలకొల్పాలి.ఆ ప్రదేశానికి సంబంధించి ఎన్ఓసి సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలి. ఒక క్లస్టర్లో 50 షాపులకు మించరాదు.జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, కళ్యాణ మండపాలు లేదా సమావేశ కేంద్రాలలో టపాకాయల షాపులు ఏర్పాటు చేయరాదు. తాత్కాలిక టపాకాయల షాపుల్లో అగ్నికి సంబంధించిన భద్రతా చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి. పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తును పాల్వంచ డిఎస్పి కార్యాలయంలో సమర్పించాలి.

# అందరికీ పౌష్టికాహారం అందిద్దాం... ఆరోగ్యవంత సమాజం నిర్మిద్దాం...

**కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి**



కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) ఆరోగ్యవంత సమాజాన్ని నిర్మిద్దాం అందరికీ పౌష్టికాహారం అందిద్దామని కోరుట్ల ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి అన్నారు పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం కోరుట్ల పట్టణంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లోనూ గర్భిణులు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం అందించేలా అంకితభావంతో కృషి చేయాలని సూపర్ వైజర్ అలవాల భారతి అవగాహన కల్పించారు బరువు తక్కువ ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు ప్రతి తల్లి బిడ్డకు సరైన పోషణ తో ఆరోగ్యంగా ఉండాలన్నారు అంగన్వాడీ టీచర్లు గర్భిణీ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

# వెంకటాపూర్ వెంకటేశ్వర దేవాలయ హుండీ లెక్కింపు...



కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు గురువారం దేవాలయ మండపంలో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజ మొగిలి పర్యవేక్షణలో విప్పి లెక్కించగా 54 వేళ 739 రూపాయల నగదు వచ్చినట్లు ఆలయ ఈవో ఎం విక్రమ్ తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపులో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజా మొగిలి ఆలయ ఈవో ఎం విక్రమ్ ఆలయ చైర్మన్ కటుకం రాజేశం ఆలయ ప్రధాన అర్చకులు టి వెంకటరమణ విటల్ రవీందర్ రెడ్డి బాజోజి రవీందర్ సిబ్బంది పీ నరసయ్య కే రాజేందర్ జి కేశవ్ జి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత మైన హెూదాలో ఉన్న వీడని కుల వివక్ష

**– చిప్పల యాదగిరి దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శి**

సిద్దిపేట, 16 అక్టోబర్ (వుదయం ప్రతినిధి) :తరాలు మారిన యుగయుగాలలో కులవివక్ష అనే నాడి రాక్షస విష సర్పంలోవిష కోరలు చిమ్ముతూనే ఉన్నది నాడు కుల వివక్షతో అంటరానితనంతో మనుషుల్ని కృంగదీస్తానే ఉన్నాయని పేర్కొంటూ.. ఈ సందర్భంగా చిప్పల యాదగిరి దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర కార్యదర్శిమాట్లాడుతూ హర్యానా రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న పురాణ్ కుమార్ ఐపీఎస్, ఆడిషినల్ డిజిపి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కావాడిగూడకు చెందిన వ్యక్తి ఉస్మానియా క్యాంపాన్ లో 1992,94,వ సంవత్సరం బీటెక్ చేసి సివిల్సలో ర్యాక్ సాధించిన వ్యక్తి దేశంలో ఇంకా అంటరానితనం ఎక్కడుంది ఇంకా వివక్ష ఎక్కడుంది అని కొంతమంది పెద్దలు మేధావులు మాట్లాడుతూ ఉంటారు అక్టోబర్ 7 వ తేదీన హర్యానాలో ఒక సీనియర్ ఐపీఎస్ అధికారి పురన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నారు అంతకు ముందు ఒక సూసైడ్ నోట్ లో ఆధిపత్య పోలీస్ అధికారుల పేర్లు మెన్షన్ చేశాడు అందులో ఆ రాష్ట్ర డిజిపి కూడా ఉన్నాడు రాష్ట్ర డిజిపి తో పాటు మరికొంతమంది కీలకమైన ఐపీఎస్ అధికారులు అధికారుల వేధింపుల కారణంగా తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ పురన్ కుమార్ ఓలేఖ రాశారు 2001 నుంచి అయినా హర్యానా క్యాడర్లో ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్నారు. ఆయన భార్య మీద కూడా హర్యానాలో 2001 నుంచి ఐఏఎస్ ఆఫీసర్ గా పని స్తున్నారు. దాదాపు 24 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఐపిఎస్ ఐఏఎస్ ఆఫీసర్గా దంపతులకుంది దళిత కమ్యూనిటీకి సంబంధించిన పురన్ కుమార్ పైన వేదింపులు ఎక్కువ ఆ వేదింపులు భరించలేక తాను ఆత్మహత్య చేసుకుంటున్నా అంటూ ఆయన లేఖ రాశారు ఆయన ఏ బాధతో మరణించారో ఆ బాధ ప్రపంచానికి తెలియాలంటే ఆయన్ను బాధపెట్టిన వాళ్లకు శిక్ష పడాలంటే ఎట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని శిక్షించాలి దేశంలో పురన్ కుమార్ కేస్ని నేషనల్ వైస్ గా మీడియాలో వార్తగా మాత్రమే చూస్తున్నరు గ్రామీణ ప్రాంతాల్లో కుల వివక్ష గురించి మనం మాట్లాడుకుంటున్నాం కానీ 24 సంవత్సరాలు భారత సివిల్ సర్వీస్ సర్వెంట్ గా పనిచేసిన వ్యక్తి కూడా కుల వ్యవక్షను ఎదుర్కోవాల్సి రావడం అంటే ఆ కుటుంబానికి న్యాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే న్యాయం చేయకపోతే దేశం తలదించుకునే తరహాలో కేంద్రం రాష్ట్రం ఒక ఐపీఎస్ అధికారికి న్యాయం చేయకపోతే భారత దేశంలో పోలీసులు చట్టాలు న్యాయం ఎవరికోసం ఇంక దేనికోసం ప్రభుత్వాలు ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతో ఉంది అని కొనియాడారు.

# హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారే

**ఎల్ ఓ సి ద్వారా ఉచిత ట్రట్మెంట్ అందేలా చేస్తా ధైర్యంగా ఉండండి**



దమ్మపేట అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేజారె ఆదినారాయణ నియోజకవర్గం దమ్మపేట మండలం పట్వారిగూడెం ?కి సంబందించిన వెదర్ల కిరణ్ కుమార్ రామనగరం (నాచారం)కి సంబందించిన నక్క మనీషా వివిధ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం పొందుతుండగా వారిని పరామర్శించి ప్రస్తుత వారి ఆరోగ్య వివరాలు పరిశీలించి ధైర్యంగా ఉండాలని సూచించారు ట్రీట్మెంట్ వైద్యఖర్చుల కోసం భయపడవద్దన్నారు ఎల్ వో సి ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

# కరీఫ్ వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలి...






జగిత్యాల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అదనపు కలెక్టర్ బిఎస్ లత వానాకాలం అండ్ యాసంగి 2024-2025 సిఎంఆర్ చెల్లింపుల పై ప్రస్తుతం వానాకాలం 2025-26 యొక్క వరి ధాన్యం కొనుగోలు విషయంలో రా బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26 సీజన్ నందు 666500 మెట్రిట్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు ఈ వానాకాలం సీజన్ లో వరి ధరలు గ్రేడ్ ఏ- 2389/-, కామన్ ధరలు %-% 2369/- కలవు ఈ సీజన్ కు గాను ఐకెపి %-% 137 పేస్- 285 మెప్మా -1 మొత్తం %-% 423 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు ఈ వానాకాలంలో (92) బాయిల్డ్ మిల్లులు పాల్గొంటున్నందున ప్రతి ఒక్క రైస్ మిల్లు వారు తప్పనిసరిగా 100శాతం బ్యాంకు గ్యారెంటి డి ఎం సి ఎస్ కార్యాలయంలో సమర్పించాలని రైస్ మిల్లులో 50-60 హమలిలను నమకుర్చుకోవలన్నారు ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన లారిని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలన్నారు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబంధిత పౌరసరఫరా క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వవలసినదిగా తెలిపారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి జిల్లా మేనేజర్ పౌరసరఫరా సంస్థ జితేంద్ర ప్రసాద్ జిల్లా రా బాయిల్డ్ రైస్ మిల్లర్ అసోసియేషన్ ఇతర రైస్ మిల్లర్లు పౌరసరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనుగోల కేంద్రాలు వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ కె. హైమావతి

సిద్దిపేటబీ 16 అక్టోబర్ (వుదయం ప్రతినిధి) బిఖరీఫ్ 2025-26 సీజన్ వరిధాన్యం సులభంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా అందరూ మిల్లర్లు మరియు అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా సివిల్ సప్లై, డిఆర్డిఓ అధికారులందరితో జిల్లా కలెక్టర్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజ న్ లో వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ సివిల్ సప్లై శాఖ అందించిన మార్గదర్శకాల ప్రకారం కొనుగోలు చేయాలని అధికారులను, మిల్లర్ ప్రతినిధులకు తెలిపారు. ఈ సీజన్ లో 6లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నాం. జిల్లాలో 439 వరి ధాన్యం సెంటర్ లలో ఇప్పటి వరకు 239 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం రాగానే గన్ని లలో నింపి లోడ్ చేసి మిల్లులకు పంపిస్తాం. మిల్లులో కూడా తేమ శాతం తనికి చేయాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలను కేటాయించడం కోసం మిల్లర్ ప్రతినిధులు అగ్రిమెంట్ చేసుకుని బ్యాంక్ గారంటీ తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు.

# ఆటో ఢీ కొని వ్యక్తి దుర్మరణం



(రామకృష్ణాపూర్ /అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి)

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైస్ట్ స్కూల్ దగ్గర బుధవారం రోజున రాత్రి సుమారుగా 08:00 గంటలకు మంచిర్యాల నుండి మందమర్రి వైపు వెళ్లే నేషనల్ హైవే రోడ్డుపై బీమా సుధాకర్ (60)అను వ్యక్తి తన కిరాణం షాపు పని మీద వెళ్లి తిరిగి తన ద్విచక్ర వాహనం మీద ఇంటికి తిరిగి వస్తుండగా, అదే సమయంలో మంచిర్యాల నుండి బెల్లంపల్లి వైపునకు వెళ్తున్న ఒక ఆటోను దాని డ్రైవర్ అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి ఆటోతో ఢీ కొట్టగా భీమా సుధాకర్ కింద పడిపోయినాడనీ,ఈ ఆక్సిడెంట్ విషయం తెలిసిన వెంటనే వరుసకు బాబాయ్ అయినటువంటి భీమా నగేష్ వచ్చి తన కారులో సుధాకర్ ను చికిత్స కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ పరిశీలించి సుధాకర్ మరణించాడని నిర్ధారించగా,మృతునికి వరుసకి బాబాయ్ అయినటువంటి భీమా నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# ఘనంగా జరిగిన ప్రపంచ ఆహార దినోత్సవం

పులివెందుల, అక్టోబర్ 16, (వుదయం ప్రతినిధి) పులివెందులలోనున్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "ప్రపంచ ఆహార దినోత్సవం" కార్యక్రమం 16 అక్టోబర్ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెంగుళూరు గ్లోబల్ గ్రీన్ కంపెనీ కి చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్, విశిష్ట అతిథులుగా ప్రొద్దుటూరు శ్రీనిధి డైరీ కి చెందిన క్వాలిటీ డిపార్ట్మెంట్ హెడ్ జె. చంద్రశేఖర్ మరియు పులివెందుల వ్యవసాయ కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్. లక్ష్మీపతి విచ్చేశారు. ఈ కార్యక్రమం పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో కూడా పోషకాహార లోపం మరియు ఊబకాయం వంటి సమస్యలతో జనాలు ఉన్నారని తెలిపి, ఇటువంటి సమస్యలను అధిగమించడానికి ప్రతి ఒక్కరూ రోజు సమతుల్య ఆహారం తీసుకోవాలని చెప్పారు. పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆహార వృధా అరికట్టాలని సూచించారు. "మెరుగైన ఆహార ఉత్పత్తులను తయారు చేయడం, మెరుగైన పౌష్టికాహారం అందించడం తద్వారా మెరుగైన వాతావరణాన్ని సృష్టించి మెరుగైన జీవితాన్ని అందించడానికి ఫుడ్ టెక్నాలజిస్టులు ప్రయత్నించాలన్నారు". ముఖ్య అతిథిగా వచ్చిన డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమోహన్ ఆహార భద్రత గురించి వ్యాఖ్యానించారు. విశిష్ట అతిథులుగా వచ్చిన చంద్రశేఖర్ మరియు డాక్టర్ లక్ష్మీపతి ఆహార పదార్థాలను నిల్వ ఉంచడానికి కొత్త పద్ధతులను కనుగొనాలని, పరిశోధనా దృక్పథంతో ఆలోచించాలని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఫుడ్



టెక్నాలజీ నాలుగవ సంవత్సర విద్యార్థులు తమ ఎక్స్పీరియన్షియల్ లెర్నింగ్ ప్రోగ్రామ్ లో తయారు చేసిన వివిధ ఆహార ఉత్పత్తుల ప్రదర్శన చేశారు. పసుపు, కారం, ఉప్పు, మిరియాలు, కాఫీ పౌడర్, వంటనూనె, పాలు, పెరుగు, పనీర్ వంటి ఆహార పదార్థాలలో కల్తీని అతి సులువుగా కనుగొనే పద్ధతులను ఫుడ్ టెక్నాలజీ మూడవ సంవత్సర విద్యార్థినులు స్వయంగా ప్రదర్శన చేసి వచ్చిన అతిథులకు చూపించారు. ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సాహిత్య పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ మరియు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం చివరిలో గత నెల ఎన్.ఎస్.ఎస్ వ్యవస్థాపక దినోత్సవంలో రక్తదానం చేసిన విద్యార్థులకు కళాశాల అసోసియేట్ డీన్ మరియు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటి అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, ఇంజినీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, బి. మాధవి, డాక్టర్ ప్రదీప్, యన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, పీడి. డాక్టర్ రాజశేఖర్, స్నేహిత అమృత హస్తం అధ్యక్షులు రాజు, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థికి రక్తం వచ్చేలాగా కొట్టిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలి.

■ సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ డిమాండ్

బ్రహ్మంగారిమఠం, అక్టోబర్ 16, (వుదయం ప్రతినిధి)బ్రహ్మంగారిమఠం మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న సుశాంత్ విద్యార్థిని తెలుగు ఉపాధ్యాయులు నారాయణస్వామి ఎలక్ట్రిక్ వైర్ తో విద్యార్థిని బొబ్బలు వచ్చేలా కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో స్కూల్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యాబుద్ధులు నేర్పేటువంటి ఉపాధ్యాయులే విద్యార్థులను చితక బాదటం రక్తం వచ్చేలాగా కొట్టడం అనేది చాలా బాధాకరమైన విషయం, చదువు చెప్పే క్రమంలో ఉపాధ్యాయులు కొట్టడం పరిపాటే కానీ ఆపేరుతో రక్తగాయాలయ్యే విధంగా కొట్టడం ఎంత వరకు కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. ఎక్కడో గేటుదగ్గర వున్న బాలుడుని లాక్కుంటూ కొట్టుకుంటూ రావటం అనాగరికమని వారన్నారు. సంఘటనను తోటి ఉపాధ్యాయులు తప్పుని ఒప్పుకుంటే ఒకరిద్దరు ఉపాధ్యాయులు బెదిరించే ధోరణిలో మాట్లాడటం వారికీ తగదని వారు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో రోజువారీగా అనేక ప్రాంతాల్లో ఇలాంటివి సంఘటనలు జరుగుతున్నప్పటికీ ఉపాధ్యాయులలో చలనం రాకపోవడం దారుణమని వారన్నారు. విద్యార్థులు క్లాస్ రూమ్ లో తినుబండారాలు తింటూ కనిపిస్తే వాళ్ళను చితకబడటం, నోటికి వచ్చినట్లు తిట్టడం వంటివి ఆయన చేస్తారని విద్యార్థులు మా దృష్టికి తెచ్చారని వారు అన్నారు. విద్యార్థులతో ఆందోళన చేసినప్పటికీ విద్యార్థులు ఎందుకు వెళ్లారని వాళ్ళని బెదిరించడం, వచ్చిన నాయకులను కూడా మాట్లాడడం వంటిది చేయడం జరిగిందని వారు అన్నారు. కావున ఏదైతే విద్యార్థి పై రక్తం వచ్చేలాగా కొట్టినటువంటి నారాయణస్వామిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని వారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లి అరవింద్, దేవ తదితరులు పాల్గొన్నారు.

# కరకట్టలతో దివికి రక్షణ కల్పించిన కృష్ణారావు



శత జయంతి సందర్భంగా నాగాయతిప్ప వాసుల నివాళిఅవనిగడ్డ అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి):కరకట్టల నిర్మాణంతో దివి తీరానికి రక్షణ కల్పించిన నాయకుడు ఎంవీ కృష్ణారావు అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. గురువారం అవనిగడ్డ వంతెన సెంటరులో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మోపిదేవి మండలం నాగాయతిప్ప గ్రామ కూటమి నాయకులు కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వ్యవసాయ రంగ విస్తరణకు, పరిరక్షణకు కృష్ణారావు విశేష కృషి చేశారన్నారు. దివిసీమలో సముద్ర తీరం వరకు భూముల సేద్యానికి 1977లోనే పులిగడ్డ ఆక్విడెక్టుకు అదనపు తొట్టి నిర్మించి అదనంగా 70 వేల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చారన్నారు. విస్తరణకు అనుకూలంగా కాలువలు ఆధునీకరించి రెగ్యులేటర్లు నిర్మించారని తెలిపారు. సాగునీటితో పాటు 45 గ్రామాలకు త్రాగు నీటిని కూడా ఈ ఆక్విడెక్టు ద్వారా సమకూర్చిన ఘనత కృష్ణారావుకే దక్కుతుందన్నారు. ఏటిమొగ – హంసలదీవి దివిసీమ సముద్రపు కరకట్ట, మోపిదేవి వార్పు నుంచి అయోధ్య వరకు కృష్ణానదికి కరకట్ట నిర్మించడం ద్వారా ముంపు నివారణతో పాటు ఆయా గ్రామాలకు రక్షణ, సేద్యపు వనరులు పెంచి సస్యశ్యామలం చేశారన్నారు. ఎదురుమొండి పంపింగ్ స్కీమ్, రిజర్వాయర్ పథకాల ద్వారా సాగు విస్తీర్ణం పెంచారన్నారు. కెనడా వారి సహకారంతో ఎదురుమొండి – ఈలచెట్లదిబ్బ దీవులకు వెస్ట్ బ్యాంక్ కెనాల్ నుంచి కృష్ణా నది గర్భంలో పైప్ లైన్ వేయించి మంచినీరు, సేద్యపు నీరు సప్లైకి రూ.కోటిన్నర ఖర్చుతో పథకాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, మోపిదేవి మండల టీడీపీ, జనసేన అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ అధ్యక్షులు యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యం, కూటమి నాయకులు సిద్దినేని అశోక్ నాయుడు, గుగ్గిలం శ్యాంకుమార్, అన్నపరెడ్డి రామదాసు, బడే సుబ్బారావు, లింగం బాబూరావు, దేగల రాఘవ, బాలు శ్రీనివాస్, బచ్చు ఆదినారాయణ, గ్రామ కూటమి నాయకులు గరికపాటి అమరేశ్వరరావు, నాగబాబు, వీరాంజనేయులు, శ్రీనివాసరావు, మురాల సుబ్బారావు, చిల్లిముంత బాబూరావు, గరికపాటి నాగేశ్వరరావు, కూనపరెడ్డి నవీన్ బాబు, గరికపాటి రామాంజనేయులు, బొల్లిముంత సాయికృష్ణ, గరికపాటి వెంకటేశ్వరరావు, రేపల్లె నాగేంద్రబాబు, గరికపాటి శ్రీనివాసరావు, అనిల్, పుప్పాల పెద్ద ఏసు, ఉప్పాల సురేష్, మైలా హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ హితం లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విరాళాలు...

♦ కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి



కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కి విరాళంగా అందిస్తున్నామని కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి అన్నారు కోరుట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం కల్లూర్ రోడ్ ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు లయన్ మంచాల జగన్ విరాళంగా ఇచ్చారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనేది కేవలం సేవా సంస్థ సమాజంలో ఎక్కడ అవసరం ఉందో అక్కడ సాయం చేసేలా భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగిస్తామన్నారు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి చీఫ్ కో ఆర్డినేటర్ లయన్ మంచాల జగన్ సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలకు మైక్ విరాళంగా అందించారన్నారు సేవా మూర్తి జగన్ ను పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు సేవాభావంతో పని దాతలు ముందుకు రావాలని కోరారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి ముందుంటామన్నారు అవసరాన్ని తీర్చిన లయన్స్ క్లబ్కు ముఖ్యంగా లయన్ మంచాల జగన్ కు విద్యా రంగానికి ఇలాంటి సహకారం చాలా గొప్పదన్నారు ప్రభుత్వ పాఠశాలకు డొనేషన్ అందించిన జగన్ కు ఉపాధ్యాయులు విద్యార్థులు స్వాగతం పలికారు విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇకపై పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు సమావేశాలు మరింత ఉత్సాహభరితంగా సాగుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎలేటి లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు గుంటుక మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్ క్లబ్ సభ్యులు బెజ్జంకి శ్రీనివాస్ రావు కూడెల రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు

# కుక్కల పట్టివేత...

32వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ





కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 32వ వార్డులో కుక్కల బెడద ఉన్న విషయాన్ని స్థానిక ప్రజలు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ దృష్టి కి తీసుకెళ్లగా ఇట్టి విషయంపై మున్సిపల్ కమిషనర్ రవీందర్ తెలుపగా గురువారం కుక్కల పట్టే వారిని పంపగా సుమారు 15 కుక్కలను పట్టివ్వడం జరిగిందని 32 వ మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల వలన ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని కుక్కల వల్ల ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పట్టించడం జరిగిందన్నారు ఈకార్యక్రమంలో 32వ వార్డు మాజీ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర దేవాలయ హుండీ లెక్కింపు...



1 లక్ష 5 వేల 261 రూపాయల నగదు కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం మధ్యాహ్నం 1 గంటకు జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి పర్యవేక్షణలో హుండీలు విప్పి లెక్కించగా 1 లక్ష 5 వేల 267 రూపాయలు మాత్రమే వచ్చినట్లు ఆలయ ఈవో ఎం విక్రమ్ తెలిపారు హుండీ లెక్కింపులో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం రాజమౌళి ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటకం దివాకర్ గోడికె రాములు, కోట గంగాధర్ చిలువేరి విజయకుమార్ చిట్యాల పద్మ ఎక్స్ అఫీషియో ఆలయ ప్రధాన అర్చకులు బిర్నంది నర్సింహాచారి ఆలయ ఈఓఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య ఆలయ సిబ్బంది లలితా సేవా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అక్టోబర్ 18 తెలంగాణ బందుకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు...

భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) కల్వకుంట్ల బీసీ రిజర్వేషన్ 42శాతం గురించి అక్టోబర్ 18న తెలంగాణ బంద్ కు బీసీ జేఏసీ ఆర్ కృష్ణయ్య బీసీ సంఘాల నాయకులు కల్వకుంట్ల తారక రామారావు ను మద్దతు కోరగా భారత రాష్ట్ర సమితి పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత 420 హామీలు ఆరు గ్యారెంటీలు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ రాహుల్ గాంధీతో బిసి రిజర్వేషన్ గురించి మాట్లాడించి పార్లమెంటులో సవరణ చేయకుండా చట్టబద్ధత లేకుండా నలపరెండు శాతం రిజర్వేషన్ ఇస్తామని బీసీ ప్రజలనుమభ్యపెట్టి బీసీలను మోసం చేశారన్నారు అక్టోబర్ 18న బీసీ జేఏసీ బందుకు జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ పక్షాన మద్దతు తెలుపుతున్నామన్నారు జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులు బందులో పాల్గొనాలని తెలిపారు అనంతరం ఎల్ రమణ మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ బీసీల హక్కుల కోసం మద్దతు ఉంటుందని స్వాతంత్రం సమయంలో బీసీల పాత్ర గణనీయమైనదని అటువంటి బీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడంలేదని బలహీన వర్గాల ప్రజలకు కేసీఆర్ న్యాయం చేశారని మోడీ రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు పెట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ బీసీలకు బడ్జెట్లో పది లక్షల కోట్లు పెట్టగా కేవలం పది వేల కోట్లు ఖర్చు పెట్టారని నామినేటెడ్ పదవుల్లో 42 శాతం రిజర్వేషన్ కాంట్రాక్టులో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని బీసీలు కన్నెరు చేస్తే కాంగ్రెస్ బిజెపి పార్టీలు కనుమరుగవుతాయని అక్టోబర్ 18న తలపెట్టిన బందుకు వ్యాపార వాణిజ వర్గాలు సహకరించాలని కోరారు అనంతరం వసంత మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ అంటేనే బీసీల పార్టీ అని కెసిఆర్ ఉద్యమ కాలం నుండి కేంద్ర మంత్రిగా ఉండి బీసీ నాయకులు ఆర్ కృష్ణయ్య అని బీసీల గురించి ప్రధానమంత్రి వద్దకు తీసుకు వెళ్లడం జరిగిందని చల్లని జీవో ఇచ్చి 42% రిజర్వేషన్ ఇస్తామని మోసం చేశారని బీసీలకు రాజకీయ విద్యా ఉద్యోగాల 42% రిజర్వేషన్ ఇచ్చినప్పుడే న్యాయం జరుగుతుందని తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని అక్టోబర్ 18న నిర్వహించే బంధు కోసం మద్దతు తెలుపుతున్నామన్నారు జగిత్యాల జిల్లా బీసీ చేసిన నాయకులు భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కేటీఆర్ బందుకు మద్దతు రాజ్యసభలో పార్టీ అభ్యర్థుల మద్దతు ఉంటుందని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత సురేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీసీ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షనర్ల బకాయిలు చెల్లింపునకు రాజీలేని పోరాటం...

టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) పెన్షనర్ల బకాయిలు చెల్లింపులకు రాజీలేని పోరాటం చేస్తున్నామని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు గురువారం జిల్లా కేంద్రంలో టిపిసిఏ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హరి అశోక్ కుమార్ పాల్గొని పలువురు రిటైర్డ్ ఉద్యోగులకు అధికారులకు సభ్యత్వం ఇస్తూ వారిని సన్మానించారు పెన్షనర్స్ వాయిస్ పత్రికలను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు ఉద్యోగ విరమణ చెందిన ఉద్యోగుల ఉపాధ్యాయుల అధికారుల పెన్షనరీ ప్రయోజనాల బకాయిలు అందక పెన్షనర్లు పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు ఎండీ యాకూబ్ సంయుక్త కార్యదర్శులు కట్ట గంగాధర్ విఠల్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం ధర్మపురి అధ్యక్షులు కే గంగాధర్ మల్యాల అధ్యక్షులు ఎండీ యాకూబ్ మెట్ పల్లి అధ్యక్షులు మురళి రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు మధుసూదన్ రావు వీరారెడ్డి కరుణ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# సాయి రామా దేవాలయం హుండీ లెక్కింపు...

కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ సాయిరామ దేవాలయంలో గురువారం మధ్యాహ్నం దేవాలయ మండపంలో దేవాదాయ శాఖ పర్యవేక్షకులు ఎం రాజ మొగిలి పర్యవేక్షణలో హుండీలు విప్పి లెక్కించగా 1 లక్ష 34 వేల 591 రూపాయల నగదు వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి తెలిపారు మిశ్రమ బంగారం మిశ్రమ వెండి విదేశీ కరెన్సీలు ఏమీ రాలేదని తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ పర్యవేక్షణకులు ఎం రాజ మొగిలి దేవాదాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సభ్యులు పట్టణ పుర ప్రముఖులు సేవా భక్తులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి కే కాంతరెడ్డి తెలిపారు

# ఇంటలిజెంట్ చీఫ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఇంటలిజెంట్ చీఫ్ అవినీతి నిరోధక శాఖ ఏడిసిపి అధికారిగా నూతనంగా నియమితులైన విజయకుమార్ ని గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

# 18న బీసీ బందు ను విజయవంతం చేయాలి...

టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల అక్టోబర్ 16 (వుదయం ప్రతినిధి) 42 శాతం రిజర్వేషన్ల సాదనే లక్ష్యంగా 18 న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు గురువారం టీబీసీ జేఏసీ జిల్లా శాఖ ముద్రించిన వాల్ పోస్టర్లను అంబేద్కర్ విగ్రహం ముందర సంఘాల నేతల్ తో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం భాస్కర్ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రకాష్ కార్యదర్శి శివ ప్రసాద్ ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి లీగల్ సెల్ అధ్యక్షులు కే రగునందన్ రెడ్డి మనోహర్ పటేల్ బక్కశెట్టి లక్ష్మి మీడియా కో ఆర్డినేటర్ కే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు